# ఎర్రగులాబీ విరిసినది.. తొలిసారీ నను కోరి!

**చిత్రం: ఎర్రగులాబీలు (1979)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

రూ రూరురు రూరురు రూరూ..

ఎర్రగులాబీ విరిసినది.. తొలిసారీ ననుకోరి
ఆశ రేపింది నాలో..
అందం తొణికింది నీలో..
స్వర్గం వెలిసింది భువిలో!

ఈ ఎర్రగులాబీ విరిసినది..తొలిసారీ నినుకోరి..
ఆశ రేపింది నీలో..
అందం తొణికింది నాలో..
స్వర్గం వెలిసింది భువిలో..
ఈ ఎర్రగులాబీ విరిసినది.. తొలిసారీ నిను కోరి!

**చరణం 1:**

లతనై నే జతనై నిన్నే పెనవేయనా..
కతనై నీకలనై నిన్నే మురిపించనా?!

నేనిక నీకే సొంతము..
నననననన నీకెందుకు ఈ అనుబంధము..
ననన ననన ననన ననన ననన నననా..

ఈ ఎర్రగులాబీ విరిసినది..తొలిసారీ ననుకోరి..
ఆశే రేపింది నీలో..
అందం తొణికింది నాలో..
స్వర్గం వెలిసింది భువిలో..
ఈ ఎర్రగులాబీ విరిసినది!

**చరణం 2:**

పెదవినీ, ఈ మధువునూ నేడే చవిచూడనా..
నాదనీ ఇక లేదనీ నీకే అందివ్వనా?!

వయసును వయసే దోచేది..
నననననన అది మనసుంటే దొరికేది..
ననన ననన ననన ననన ననన నననా..

ఈ ఎర్రగులాబీ విరిసినది.. తొలిసారీ నినుకోరి..
ఆశే రేపింది నాలో..
అందం తొణికింది నీలో..
స్వర్గం వెలిసింది భువిలో..

ఈ ఎర్రగులాబీ విరిసినది.. నననన నననన.. అహహ..